W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



20-3-2026

వరంగల్



03

## పరిశుభ్రతే ప్రాధాన్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మురికి కాలువల శుద్ధీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

## శ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్రులు ప్రారంభం

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహా నగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని వసంత నవరాత్రులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నాలుగు గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన అనంతరం అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించి అత్యంత సుందరంగా అలంకరణ జరిపారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.



05

## సైబర్ మోసాల బాధితులకు ఉపశమనం!

దేశంలో పెరుగుతున్న సైబర్ మోసాల నేపథ్యంలో డబ్బులు కోల్పోయిన బాధితులకు తాత్కాలిక ఉపశమనంగా పరిహారం అందించేందుకు ఆర్బీఐ కీలక చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. థర్డ్ పార్టీ ఉల్లంఘనల కారణంగా నష్టపోయిన ఖాతాదారులకు ఈ సౌకర్యాన్ని కల్పించనుందని సమాచా రం. ఈ ప్రకారం రూ.50 వేల వరకు డబ్బులు పోగొట్టుకున్న బాధితులకే ఈ పరిహారం వర్తించనుంది. అయితే ఈ అవకాశం ఒక్కసారి మాత్రమే అందుబాటులో ఉంటుంది.




02

# మానసిక దివ్యాంగుల సమస్యలపై పోరాటం చేస్తా

### పారిశ్రామిక వ్యాపారవేత్తలు సిఎస్ఆర్ నిధులు సేవా సంస్థలకు మళ్లించాలి

- దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు కృషి చేస్తాం
- మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఉగాది వేడుకలు
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హన్మకొండ బాల సముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యాంగ చిన్నారుల తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుటుంబ సమేతంగా ఆనందంగా ఉగాది వేడుకలు జరుపుకున్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా చిన్నారులకు కొత్త బట్టలు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే స్వయంగా పిల్లలకు భోజనం వడ్డించి మానవతా దృక్పథాన్ని చాటి చెప్పారు. అదనంగా లక్ష రూపాయల ఆర్థి క సహాయాన్ని అందించారు.

మహా వరంగల్ బ్యూరో

07

FOLLOW: @ANNTELUGU
20-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

## బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ తూర్పు కోటలోని ప్రముఖ పెద్దమ్మతల్లి ఆలయాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు నాంది పలుకుతుందని తెలిపారు. ప్రజలందరూ సంతోషంగా, ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, సీనియర్ నాయకులు బిల్లా కిషోర్, గోళ్ళ రాజు కుమార్, పెసర్ కుమార్ స్వామి, నాగేందర్, బండి కృష్ణ, నరేందర్, అమర్, రవి, హరికృష్ణ, నరేందర్, సతీష్, సాయి కృష్ణ, రంజిత్, వంశీ, మనోజ్, హస్తిక్ మరియు స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

## పండితులు శ్రీ సుమన్ శర్మ





వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బట్టల బజార్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రముఖులు సుమన్ శర్మ చే పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. అనంతరం పండితులు శ్రీ సుమన్ శర్మ రాశి ఫలాలను తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రాశుల వారి రాశి ఫలాలను తెలిపారు ఆదాయ, వ్యయాలు, రాజ్య పూజ్యం, అవమానాలను క్షుణ్ణంగా వివరించారు. మొదటగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆలయం లో స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొని వేద పండితులచే ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు గందె గోవిందరాజులు, బిజెపి నాయకులు గందె నవీన్, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు నీలం రాజ్, కిషోర్, ఆలయ చైర్మన్ శ్రీనివాసచార్యులు, ఆలయ ఈవో రత్నాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సైబర్ మోసాల బాధితులకు ఉపశమనం!

**మహా వరంగల్ బ్యూరో:** దేశంలో పెరుగుతున్న సైబర్ మోసాల నేపథ్యంలో డబ్బులు కోల్పోయిన బాధితులకు తాత్కాలిక ఉపశమనంగా పరిహారం అందించేందుకు ఆర్బీఐ కీలక చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. థర్డ్ పార్టీ ఉల్లంఘనల కారణంగా నష్టపోయిన ఖాతాదారులకు ఈ సౌకర్యాన్ని కల్పించనుందని సమాచారం. ఈ ప్రకారం రూ.50 వేల వరకు డబ్బులు పోగొట్టుకున్న బాధితులకే ఈ పరిహారం వర్తించనుంది. అయితే ఈ అవకాశం ఒక్కసారి మాత్రమే అందుబాటులో ఉంటుంది. బాధితుడు తన డబ్బులు కోల్పోయిన విషయం గమనించిన 5 రోజుల లోపు సంబంధిత బ్యాంకుకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని అలా చేసిన వారికి మాత్రమే పరిహారం అందుతుంది, పరిహారం మొత్తంగా, బాధితుడు కోల్పోయిన డబ్బులో గరిష్టంగా 85% లేదా రూ.25 వేలు ఇందులో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లించనున్నారు. ఈ పరిహారంలో రూ.19,118




ను ఆర్బీఐ భరిస్తుండగా, మిగిలిన రూ.2,941ను సంబంధిత బ్యాంకు భరించనుంది. ఈ నిర్ణయం సైబర్ మోసాల బాధితులకు కొంతమేర ఉపశమనం కలిగిస్తుందని భావిస్తున్నారు.

మహా పత్రిక

# పరిశుభ్రతే ప్రాధాన్యం







**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజా పాలన––ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మురికి కాలువల శుద్ధీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వర్ధన్నపేట పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు కష్టపడుతున్న పారిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని తెలిపారు. గతంలో మున్సిపాలిటీలో ఉద్యోగాల విషయంలో కొంతమంది వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చి తర్వాత తొలగించారనే విషయం తన దృష్టికి వచ్చిందని, ఈ అంశం పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యుల పై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో జనాభా ప్రాతిపదికన అవసరమైన పారిశుద్ధ కార్మికులను నియమించే అంశం పై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఓరుగల్లు నగర అభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, ఇటీవల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఆ పనులకు సంబంధించి 250 మంది కార్మికుల పోస్టులను మంజూరు చేయాలని ఇటీవల ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, పారిశుద్ధ కార్మికులతో సమావేశం నిర్వహించి వర్ధన్నపేటను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే స్వయంగా రైతులతో సమావేశమై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు, ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించబడతాయని, నిరంతరం ప్రజల కోసం కష్టపడుతూ వర్ధన్నపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతవత్ శీభారాణి– రాజేందర్, కౌన్సిలర్స్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యాలయంలో ఉగాది వేడుకలు

**మహా వరంగల్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలుగు నూతన సంవత్సరాది ఉగాది' పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ పరాభవ నామ సంవత్సర ప్రారంభం సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం ధర్మారంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్వర్ణ కంకణధారి, జ్యోతిష్య జ్ఞాన ప్రదీపక, జ్యోతిష్య బ్రహ్మ శ్రీ డాక్టర్ కాళేశ్వరం సుమన్ శర్మ ఈ ఏడాది శ్రీ పరాభవ నామ సంవత్సరంగా పిలువబడుతుంది. ఇది ప్రభవాది 60 సంవత్సరాలలో 40 వది అని తెలియజేసి, ఈ ఏడాది పంచాంగ శ్రవణం గావించి, రాబోయే ఏడాదిలో దేశ కాల పరిస్థితులు మరియు రాశిఫలాలను వివరించారు. అనంతరం వారికి



బిజెపి నేతలు శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ వేడుకలో భాగంగా బిజెపి నాయకులకు ఉగాది పచ్చడి (షడ్రుచులు) పంపిణీ చేసి. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, వన్నాల వెంకటరమణ, మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మల్లాడి తిరుపతి, బైరి మురళీకృష్ణ, జిల్లా పదాధికారులు గడల కుమార్, బైరి నాగరాజు, గుడిపూడి రాధాకృష్ణ, గుర్రాల చంద్రమౌళి, అంకాల జనార్ధన్, కంది క్రాంతి, జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, మాచర్ల దీన్ దయాళ్, పైర్థ ఆనంద్, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, నాయకులు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ హరి రమాదేవి

**మహా వరంగల్ బ్యూరో:** ఉగాది పండుగ సందర్భంగా ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో హైదరాబాదు తెలంగాణ భవన్ లో జరిగిన శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరిరమా దేవి భారాస కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కు కండువా కప్పి ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన ఎర్రబెల్లి స్వర్ణ



**మహా వరంగల్ బ్యూరో:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ ఎంపీగా ఉండి ప్రతిపక్ష నాయకుడి పై అవమానకరమైన రీతిలో అనుచితమైన భాషను ఉపయోగించడాన్ని వారి పార్టీ బీజేపీ సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. కంగనా తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కు తీసుకుని రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి కానీ నోరుపారేసుకుని సమాజంలో అప్రతిష్ట మూటకట్టు కోవటం సరికాదని అన్నారు. కంగనా రనౌత్‌కు వివాదాలు కొత్తకాదని ఎంపీ అయ్యాక కూడా తన ప్రవర్తన మార్చుకోకపోవటం దురదృష్టకరం అన్నారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా వ్యాఖ్యలకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఆమె అభిప్రాయాలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విలువలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. దేశ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ పై వ్యక్తిగత దూషణలు ప్రజాస్వామ్య విలువలకు హానికరమని తెలిపారు . ఒక మహిళగా, ప్రజాప్రతినిధిగా కంగనా రనౌత్ బాధ్యతగా మాట్లాడాలని, నియంత్రణ పాటించాలని కోరారు. కంగనా తన పద్ధతి మార్చుకోకుంటే మహిళా కాంగ్రెస్ ఆమెకు తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా మార్గ నిర్దేశనంలో మహిళా కాంగ్రెస్ గౌరవప్రదమైన రాజకీయాలు చేస్తుందని చెప్పిన స్వర్ణ మా నాయకుల పై అవమానకర వ్యాఖ్యలు చేసినవారికి తగిన సమాధానం చెప్పేందుకు వెనకాడమని హెచ్చరించారు.

# కేకే ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రారంభం



**మహా:** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా కేకే ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ కార్యాలయం లాంఛనంగా ప్రారంభమైంది. గురువారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన కార్యాలయంలో.... ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ శివరామ ప్రసాద్ చేతుల మీదుగా కేకే ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా విదేశాల్లో విద్యను అభ్యసించాలనుకునే వారికి... కేకే ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ మంచి సేవలు అందించాలని ఆయన సూచించారు. కేకే ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ నాణ్యమైన సేవలతో మంచి అభివృద్ధిని సాధించాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**మహా వరంగల్ బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి కొండా సురేఖ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , సహచర మంత్రులు, దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, ఈవో, ఆలయ అర్చకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.





## ఆధునిక సెంటర్ లైటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ లోని కేయూ క్రాస్ రోడ్డు నుండి వివేక్ నగర్ వరకు నూతనంగా ఆధునిక సెంటర్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.45 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆధునిక సెంటర్ లైటింగ్ ను గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి ప్రారంభించారు. వాహనదారులు స్థానిక ప్రజలను ఇబ్బందులను గమనించి ఆధునిక లైట్లు ఏర్పాటు చేసినందుకు గాను ఎమ్మెల్యేలకు జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ఇనగాల

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనా లు అందించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, వరంగల్ నగరం అభివృద్ధి ప్రగతి పథంలో దూసుకు పోవాలని ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆకాంక్షించారు.



## శ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్రులు ప్రారంభం

**మహా వరంగల్ బ్యూరో:** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహా నగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని వసంత నవరాత్రులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నాలుగు గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన అనంతరం అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించి అత్యంత సుందరంగా అలంకరణ జరిపారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు చైర్మన్ తో పాటు ధర్మకర్తలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పసుపు రంగు చామంతికా పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వరరావు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం ఏడు గంటలకు దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి అయినవోలు రాధాకృష్ణ శర్మ చే పంచాంగ శ్రవణం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అనంతరం ఎమ్మెల్యే నాయిని దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పరమ పవిత్రమైన శైవ పుణ్యక్షేత్రం వేయి స్తంభాల గుడిని సందర్శించి స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

## దావత్ ఏ ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు



**మహా వరంగల్ బ్యూరో:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధి లోని గోపాలపురం జెడ్ కన్వెన్షన్ హాల్ నందు 1, 2, 44, 45, 46, 55,56,64,65,66 డివిజన్ల వారీగా హసన్పర్తి మండల పరిధిలోని మైనారిటీ సోదరులకు దావత్ – ఏ – ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.తొలుత సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు కజ్జూర తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే నాగరాజుకు తలకు టోపీ పెట్టి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించే పవిత్రమైన మాసమని అన్నారు. ఈ మాసంలో కఠిన నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టడం ద్వారా మనసును పవిత్రం చేసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ ఉపవాసం పాటించడం మతపరమైన అంకితభావానికి నిదర్శనమని తెలిపారు. ఇఫ్తార్ విందులు కేవలం ఉపవాస విరమణకే పరిమితం కాకుండా, సమాజంలో సోదరభావాన్ని పెంపొందిం చడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. వేర్వేరు మతాలకు చెందిన ప్రజలు ఒకే వేదికపై కలసి పాల్గొనడం ద్వారా మత సామరస్యానికి, లౌకిక విలువలకు బలమైన పునాది పడుతుందని తెలిపారు. ఈ విధమైన కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మైనారిటీల అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. అల్లా ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆరోగ్యంతో, ఆనందంతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశంలోనే అగ్రగామిగా నిలవాలని కోరుతూ, ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తో కలిసి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. గోపాలపురం ఊర చెరువు కట్ట మరమత్తులు కోసం 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తర్వలోనే మరమత్తులు పనులు పూర్తి చేయిస్తామని అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మసీదులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు





# మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఉగాది వేడుకలు

- పాల్గొన్న వరంగల్ ఎంపీ, ఎమ్మెల్యే
- మానసిక దివ్యాంగుల సమస్యల పై పోరాటం చేస్తా
- పారిశ్రామిక వ్యాపారవేత్తలు సిఎస్ఆర్ నిధులు సేవా సంస్థలకు మళ్లించాలి
- దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు కృషి చేస్తాం
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**మహా వరంగల్ బ్యూరో:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హన్మకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యాంగ చిన్నారుల తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుటుంబ సమేతంగా ఆనందంగా ఉగాది వేడుకలు జరుపుకున్నారు.కడియం ఫౌండేషన్ ద్వారా చిన్నారులకు కొత్త బట్టలు అందజేయడం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే స్వయంగా పిల్లలకు భోజనం వడ్డించి మానవతా దృక్పథాన్ని చాటిచెప్పారు. అదనంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంతో కడియం కుటుంబానికి దాదాపు 25 ఏళ్ల అనుబంధం ఉందని వారు పేర్కొన్నారు. ప్రతి ఏడాది పండుగలు, ప్రత్యేక రోజులు ఇక్కడి చిన్నారుల మధ్య జరుపుకుంటూ బట్టలు, ఆర్థిక సహాయం, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా విద్యార్థులకు బట్టలు అందజేసి, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మానసిక దివ్యాంగుల పై సమాజంలో ఉన్న అపోహలు, వివక్ష తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధార్ లింకేజీ సమస్యల కారణంగా పలువురు దివ్యాంగులు పెన్షన్, వైద్య సదుపాయాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆటిజం వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమాలు పెంచాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సేవా సంస్థలకు దాతలు ముందుకు రావాలని ఎంపీ పిలుపునిచ్చారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలోని ప్రతి వర్గం గౌరవంతో జీవించేలా చేయడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఉగాది పచ్చడిలా జీవితం సుఖదుఃఖాల సమ్మేళనమని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని ఎంపీ సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస కేంద్రం సమస్యలను 25 ఏళ్ల క్రితమే తన దృష్టికి తీసుకువచ్చినప్పటి నుంచి ఈ సంస్థకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని తెలిపారు. మానసిక దివ్యాంగ చిన్నారుల కోసం పనిచేసే సంస్థలకు ప్రభుత్వ సహాయం మరింతగా అవసరమని పేర్కొన్నారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా పరిశ్రమలు, వ్యాపారవేత్తలు ఇలాంటి సంస్థలకు తోడ్పాటు అందించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దివ్యాంగుల భద్రత, సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని అన్నారు. అలాగే మరిన్ని ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. నేడు ఉగాది సందర్భంగా దాదాపు 200 మంది చిన్నారులకు కొత్త బట్టలు అందజేసి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా కడియం ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రామలీల, కళ్యాణ్, మాజీ కార్పొరేటర్ మాధవి, ఎమ్మెల్యే సతీమణి వినయరాణి తదితరులు పాల్గొన్నారు.